గమనిక:— తెల్లకాగితంమీద ఎన్ని చతురాలైనా సరియైన రుసుముతో పంపుకోవచ్చును. డబ్బు మనియార్డరుద్వారాగాని, పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపి మనియార్డరు రసీదును చతురములతో జతపర్చి తప్పక పంపాలి. పంపక పోయిన గమనించబడవు. ముగింపుతేదినాడుకూడా మీ వూరునుంచి మనీయార్డరు చేయవచ్చును.

బహుమతుల పట్టికకోసము 0-1-3 స్టాంపు పంపవలయును. స్థానికంగా పోటీలో పాల్గొనేవారు చతురాలుకట్టి రసీదు పొందవచ్చును. ప్రవేశరుసుమునుబట్టి బహుమానాలు మార్చబడును. మేనేజరు నిర్ణయమే కడపటిది. పోటీదార్లు మా నిబంధనలకు బద్ధులు. అందుకు అంగీకరించే యిందులో పాల్గొనాలి. పోస్టులో చతురములు తప్పిపోయిన జవాబుదార్లముకాము.

మనియార్డర్లు చతురములు అన్నీ ఈక్రింది చిరునామాకు పంపండి.

మేనేజరు,

నవజీవన్ ప్రైజు పజిల్సు, (Z. N.)

142, తిరువత్తియూరు హైరోడ్డు, చాకలపేట, మద్రాసు.

వింతలు - - - - - వినోదాలు

ఈజిప్టు రాజు

ఈజిప్టుదేశపురాజు "ఫరూక్" ఒక వింత మనిషి. అతడు ఏపనిచేసినా హాస్యజనకంగా వుంటుంది. మచ్చుకు చూడండి.

రాత్రిపూట నిద్రపట్టకపోతే విరూ వదాడి మూడుగంట మ్రోగించి, జనమంతా రక్షణ కేంద్రాలకు పారిపోవడంచూచి పకపకనవ్వి ఆనందించేవాడట.

అతనికీమధ్య 21 వ జన్మదినోత్సవం జరిగిందట. ఆసందర్భములో చెప్పులులేనివారికి చెప్పులు కొనుక్కోమని 30 వేలరూపాయలు దానం చేశాడట.

★

తాబేళ్లను కన్నతల్లి

కేపల్లకు 6 మైళ్లదూరంలోవుండే అల్లిపుర గ్రామంలో దాదాపు 1½ సం॥ల క్రిందట ఒక స్త్రీకి ఒకతాబేలు పుట్టిందట. ప్రసవమైన 10వ నాడు ఆతాబేలును పసుపుకుంకుమలతో అర్చించి తీసుకొనిపోయి ఒకచెరువులో వదిలివేశారట. మళ్లీ ఇటీవల ఆదేస్త్రీ మరొక తాబేలును కన్నదట. దానిని ఒకసట్టెములో నీరుపోసి ఇంటియందే పెంచుచున్నారట. 'కృష్ణా'అని పిలిచిన ఆ తాబేలు తలఎత్తి చూచునట. ఇప్పటికి ఆ స్త్రీకి 4 గురు బిడ్డలున్నారట. వారితోపాటు జనాభా లెఖలలో ఈ తాబేలునుగూడా ఆమె సంతతిక్రింద లెక్కించారట.

★

కడుపులో వుండగనే పెండ్లా?

కారదాచట్ట భయంతో చైనా దేశంలో గర్భిణీ స్త్రీలు పుట్టబోయే బిడ్డను, ఫలానా ఆమె కనబోయే బిడ్డకిచ్చి (ఇందులో ఒకరు ఆడ, ఇంకొకరు మగఅయితేనే) వివాహంచేస్తామని వాగ్దానం చేసుకుంటారట.

ఆడపిల్లను కన్న తల్లిదండ్రులు, పిల్లవాడి తల్లితండ్రులకు 2 రూపాయలు పంపిస్తారట. ఆడబ్బును వారు బ్యాంకులో వేసిపెట్టి, వధూవరులు పెద్దవారైన తర్వాత వడ్డీతోసహా వారికిస్తారట.

★

చమురుబావులు మండితే:

చమురు బావులు [Oil wells] ప్రమాదవశాన నిప్పంటుకొన్నట్టయితే ఆమంటలు (సామాన్యమైన మంటలుగావు. బ్రహ్మాండమైన పొగతో కూడుకొని ఆకసము నంటినట్లుంటుని) కొంచాన చల్లారవట. రుమేనియాదేశంలో 1929 సంవత్సరంలో కొన్ని చమురుబావులు నిప్పంటుకొంటే 17 నెలలవరకు వాటిని చల్లార్ప నిలుకాక పోయిందట.

వాటిని చల్లార్చడం చాలకష్టమైనపని. ఆర్పడానికి నీళ్లు ఏమాత్రం ఉపయోగపడవు. ఇంకా మంటనెక్కువ చేస్తవి. శాస్త్రనైపుణ్యం కలవాండ్లే వాటిని ఆర్పగలరట. అమెరికాదేశంలో అలాంటి నిపుణులున్నారట. రుమేనియాలో 1929 లో గల్గిన మంటను ఆర్పడానికి ఒక అమెరికన్ అనుభవజ్ఞునికి 6 నెలలు పట్టిందట.

★

గాజుబట్టలు

గాజుతో కూటాలు బట్టలు తయారుచేసే పద్ధతి గురించి ఆలోచిస్తున్నారు. కొందరు శాస్త్రజ్ఞులు. అవి ఉపయోగిస్తే వాటికి గాలి కొట్టాల్సిన అవసరముండదు. పంచద్దువగైరా బాధలూ వుండవు. చౌకగానవస్తవి.

మీరు సహజంగా అడిగే కొన్ని ప్రశ్నలు

అంద చందాలలో, అత్యుత్తమ అభినయంలో పుష్పవల్లికి సాటి మరెవరున్నారు?

అంత కమ్మగా, మనోరంజకంగా, ఆహ్లాదకరంగా పాడి ఆనందపరవశుల చేయటంలో సి. యస్. ఆర్. ను మించిన వారెవరు?

పాటిమీద పులిలాగా కనపడుతూ, శివపూజలుచేస్తూ, శ్రీరంగనీతులుచెపుతూ, గంగాజలమని సారాయి సేవించుతూ ఆడదికనపడితే అన్నీవదలి అఘాయిత్యాలకు, అత్యాచారాలకు ఒడిగట్టే సన్యాసులు, మఠాధిపతులు నిత్యజీవితంలోనే ఎందర్నో చూస్తున్నారు అలాంటివాడే శంకరశాస్త్రి ఇలాంటి వేషాలకు పులి పాపే లేకుంటే....?

గురునాథరావు యిన్నాళ్ల నుంచి ఎక్కడదాగి ఉన్నాడో? యింత సహజంగా, యింత ఉత్తమంగా అభినయించగల, ప్రజలమెప్పించగల మేటిఉంటే తెలుగునాడు దీడు వదిలిందంటారు అంతా. ఎందుకని....?

తారాన్వేషణకు తిరిగి తిరిగి విఫలులైన వారెందరో ఉన్నారు. కాని తారలున్నారు. అన్వేషణలోనే లోపంఉంది. అని మీరేఅంటారు ఇతరుల విషయమై, సత్యవతిని చూస్తే.

ఇలానే ఆయా పాత్రలకు చక్కగా అమిరి. అద్భుతంగా వాటినిపోషించి, సాంఘిక చిత్రాల నిర్మాతలకొక నూతన మార్గాన్ని. ఆశను చూపుతున్నారు.

చూడామణి

ప్రజలు యజ్ఞ యాగాదులకు తరలివచ్చినట్లువచ్చి ఈ సాంఘిక చిత్రాన్ని తిలకించి, ఆనంద పరవశులై అభినందన పరంపరలను కురిపించుతూ ఉన్నారు- మీరూ చూడండి? ఆ ఆనంద సముదాయంలో చేరండి—?

విజయనగరం - భారతలక్ష్మిటాకీస్
విశాఖపట్నం - సెలెక్టుటాకీస్
కాకినాడ - ఎల్ఫిస్ టాకీస్
బెజవాడ - శ్రీరామా టాకీస్
గుంటూరు - పబ్లిక్స్ థియేటర్
రాజమండ్రి - జయా టాకీస్

మే 7 నుండీ బ్రహ్మాండమైన ప్రదర్శనలు

★

SOLE DISTRIBUTORS:
SREE SITARAM PICTURES,
Gandhinagar, Bezwada.

PRODUC
SREE JANAKI PICTURES,
Mylapore, Madras.

For Mysore State:
Sree Venugopal Film Circuit,
118, Kilari Road. Bangalore City.

గర్భిణీస్త్రీ వాంఛలకు కారణాలు

గర్భిణీస్త్రీలు మహోదార సంకల్పము చేయవలెనని అభిలషించుచో మంచి అదృష్టవంతుడును, సౌశీల్యవంతుడైన శిశువు జనించును. ముఖ్యముగా వాంఛయుండినచో, భక్తి, శక్తి, కరుణ్యములుగలవారియందు అభిలాషగల సంతానము కల్గును. చాలవరకు శిశువులయొక్క శారీరక మానసిక ప్రవృత్తులన్నియు తల్లికి గర్భిణి సమయమున గలిగిన మనోభావములను బట్టి యుండును.

దాదిపాలను పరీక్షించుట

తల్లిపాలతోనే శిశువును పోషించవలెను కుట్టు వీలుగానిచో ప్రత్యామ్నాయముగా పాలుగలిగిన వేరొక స్త్రీ (దాది)ని నియమించుట అవసరము. కాని ఆదాది పాలను పరీక్షించవలయును. ఒక గాజు గ్లాసులో నీళ్లుపోసి అందులో చనుబాలు పిండినచో నీళ్లలో పైభాగమున తేలుచుండరాదు. అడుగుభాగమున చేరకూడదు. మరి నురుగు కట్టకూడదు. నీళ్ళలో వెంటనే కలిసిపోవునట్లు బూడిద బూడిదగా కనిపించినచో మంచివని తెలుసుకొనవలెను. ఇటువంటి పాలు శ్రేష్టమయినవి.

మేకపాలు మేలు

తల్లివద్ద పాలులేనపుడు మేకపాలు వాడుట మేలు. ఆవుపాలు గెడ్డపడును.

—డాక్టరు లక్ష్మీపతి.

❋

ఆంధ్రరైతాంగ విద్యాలయము

కడప తాలూకా చెన్నూరు గ్రామంలో మే తే 3 దీన రైతువిద్యాలయము ప్రారంభింపబడినది. ఆసభకు విద్యాలయ అధ్యాపకులకు రాటకొండ నరసింహారెడ్డిగారి అధ్యక్షతన ఒక బహిరంగసభ జయప్రదముగా జరుపబడినది. శ్రీ ఆట్లూరి అప్పారావుగారి రైతుగేయాలతో సభప్రారంభమై శ్రీ కొండూరు నారాయణ, బొమ్ము రామమంత్రి, కె. రంగారెడ్డిగార్ల ఉపన్యాసాలతో సభముగిసినది. ❋ —పి. వి.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

S. C. 1380 of 1940

కొనికేటి వెంగయ్య వాది

ఎదిరి

(1) పట్నం దబ్బయ్య
(2) ఆ పెదశివయ్య
(3) ఆ చినశివయ్య
} ప్రతివాదులు

3 వ ప్రతివాదియగు పట్నం చినశివయ్యకు యిందువల్ల తెలియజేయునదేమనగా:—


నీ వగయిరాలమీద వాది 1 ప్రతివాది వ్రాయించియిచ్చిన ప్రామిసరీనోటుపుబట్టి 100.0.0 లక్కు దావా తెచ్చియున్నాడు. నోటీసు సమర్థము 3.7.41 దిన నాయిదా వేయబడియున్నది. సదరు వాయిదాలోగా నీకేమున్ను అక్షేపణలున్నయెడల సదరు తేదిన కోర్టుకు హాజరై తెల్పుకోవలసియున్నది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి ఎక్సుపార్టీ చేసి డిక్రీఇవ్వబడును.

చీమకుర్తి వెంకటసుబ్బయ్యగారు,
బి. ఏ. బి. ఎల్. వాది అడ్వొకేటు.

పాకనాటివధువు కావాలె.

పాకనాటిరెడ్డికులస్థుడు, మద్రాసులో రు 40 ల ఉద్యోగంలోఉన్న 25 సం॥ వరునికి వధువుకావాలె వివరాలకు:-

—రెడ్డి,
C/O జమీన్ రైతు, నెల్లూరు.





ఇరాకు

గ్రీసు యుద్ధానంతరము ప్రపంచదృష్టి బ్రిటీషు వారి మీదనే కేంద్రీకరించబడినది. ఇప్పుడు ఈరాకు ప్రాకి సాగినది గాన ఈరాకునందు గలవరము ఎక్కువగా నూతన రంగమేర్పడినది. ఈరాక్ ప్రభుత్వమును వశపరచుకొన్న రషీదాలీగారు జర్మనీపక్షపాతులగుటచేత బ్రిటీషు సైన్యములను తమ దేశములో నిలువ చేయుటకు అంగీకరించలేదు. పాతదళములు దేశము వదిలినతర్వాత కొత్తదళములు ప్రవేశించవలెనని ఈరాక్ గవర్నమెంటువారు ప్రకటించారు. బ్రిటీషువారి ముందు జాగ్రతవల్ల యుద్ధం ప్రారంభమైంది. జర్మనీ సహాయం వస్తుందను ఆశచేత యుద్ధానికి కాలు త్రవ్వింది ఇరాకుప్రభుత్వం. కారణం తెలియదు గాని, బ్రిటనుతో రాయబారాలు ప్రారంభించినారు. టర్కీ మధ్యవర్తిత్వమును ఈరాకు కోరింది. గానీ, ముందు హబానియానుండి ఈరాకు సైన్యాలు తిరిగిపోతుంటే యేలాటి మధ్యవర్తిత్వము కూడదంటారు బ్రిటను ప్రభుత్వమువారు.

ఈజిప్టు

ఈరాకుసమస్య టర్కీ రాజ్యమునే గాకుండా ఈజిప్టును కూడా కలవరపెట్టింది. ఈజిప్టు ప్రధాని గారు ఈరాకుప్రభుత్వమువారు వెంటనే బ్రిటనుతో సంధిచేసుకోవలెననియు లేకుంటే, చిరకాలమునుండి ఈజిప్టునకు ఈరాకునకునుగల సంబంధబాంధవ్యములకు ముప్పుకలుగగలదని వినయపూర్వకముగా తెలియజేసినారు.

గ్రీసుపతనానంతరము ఈజిప్టు పరిస్థితులు కూడ దుర్భరంగావున్నవి. ఇచట రాజకీయ అంతర్వాహినులు గోచరంఅగుటలేదు. సోలంపరకు వచ్చిన జర్మను సైన్యములు ఆగుటకు కారణం కన్పడదు. టోబ్రూక్ నగరంలో పోరాటం ఇంతకాలం ఏలజరుగుచున్నదో? దీనింబట్టి గడచినసారి గ్రేజియానీ సైన్యాలు సిడీబరానీనుండి వెనకకు మరలుటకుగూడా కారణములు గూఢములుగానే కనబడుచున్నవి. బహుశః ఈజిప్టు రాజకీయములును, ఇండియా రాజకీయములును ఒకే ధోరణిని నడుచుచున్నట్లు బోధపడగలదు.

టర్కీ పరిస్థితులు

ఈరాకుసమస్యలో టర్కీ రాజీ చేయునని సూచించినను బ్రిటను అంగీకరించలేదు. ఈ రహస్యమేమి? ఇటీవల నేకదా జర్మనీ - టర్కీలు ఆర్థికసంధి గావించుకున్నవి. జర్మనీ యంత్రములు టర్కీకన్నీ, టర్కీ తో గాకు జర్మనీకిన్నీ మారకం జరుగుచున్నది. ఇదిగాక రహస్యపరత్తులు మరెన్ని కలవో? జర్మను సంచలనం టర్కీ విడచి, ఈరాకుకు ప్రాకుటకు కతంబేమి? జర్మను సైన్యములు టర్కీ సరిహద్దులనుండి మరలిపోయినవి యేల? మొన్న ప్రసంగించుచూ, హిట్లరు టర్కీనుసహ చేసిన హెచ్చరికయందు పరమార్థమేమి? ఈరాకువిషయములను గమనించుకొని టర్కీ తన భావికర్తవ్యమును నిర్ణయించుకోవాలి అని సూచించాడు. ఇందలి రహస్యము అతిగూఢముగ నున్నది. అంకారాలో నూతనమంత్రివర్గంకూడా త్వరలోనే ఏర్పడే సూచనలు కన్పడుచున్నవి. కాన బ్రిటన్ అప్రమత్తతగా నుండరాదు.

రషియా

రషియా రాజకీయములు క్రమంగా చిక్కులలోకి వస్తున్నాయి. రష్యా - జర్మనీలు రాజీచేసుకున్నారు. రష్యా జపానులు ఒడంబడిక కుదుర్చుకున్నారు. గానీ మనసులుమాత్రం కలసినట్లు గనుపించదు. జర్మనీ జపానువారల ప్రయత్నాలకు రషియా అడ్డుతగులుతూవుంది. రషియా సైన్యాలను తూర్పుప్రాంత్యములనుండి నైరుతిమూలకు పంపినపుడు లోకములో అపోహలం జనించినవి. ఫిన్లాండులో 12000 జర్మను సైన్యములు ఫిన్లాండు అంగీకారముతో దింపబడినవి. రషియా జర్మనీలమధ్య బలీతుమను మరొక సీగ్ ఫ్రీడ్ కోటల పంక్తి నిర్మాణము జరుగుతూవుంది. తనదేశమునుండి మిలిటరీసామానులు ఇతరదేశములకు పంపరాదని రషియాప్రభుత్వం ప్రకటించింది. గానీ, చీనాకు తాను చేయదలచిన సహాయములో వెనుకదీయజాలనని పలుకుతూవుంది. ఈపరస్పర విరోధిభావములు రషియాలో జనించుటకు ఏమి కారణము? బాల్కను దేశములు జర్మనీ హస్తంగతములు అగుటయే కాబోలును?

స్పెయిను రంగము

బాల్కను ప్రకరణానంతరము స్పెయిను రంగము అగ్రస్థానము అలంకరించవలసియుండినది. జర్మనులు స్పెయిను రాజ్యమునందు సంపూర్ణమైన పలుకుబడిని సంపాదించారు. గవర్నమెంటు అత్యంతము నాజీమయమైనది: ఒకసంవత్సరంగా లెక్కలేని బ్రిటీషు ధనప్రవాహము స్పెయినులో ప్రవేశించియుండకపోతే యేనాడో స్పెయిను బ్రిటనుతో యుద్ధానికిదిగియుండేది అని చర్చిలుగారే అంగీకరించారు. జర్మనీ ఇటలీల బలాబలాలను కొలతవేయుచు ఫ్రాంకోసేనాని అదను కొరకు కనిపెట్టుకొనియున్నాడని మనమూహింపవచ్చును. మాయజాకాలువ జర్మనీలవశము అగుటయును, పెటేను ప్రభుత్వపు మధ్యధరాసముద్రములోని నౌకాదళములు జర్మనులచేతులలో ఏనాడు పడునో, నాడే స్పెయిను రంగానికి దిగుతుందని యుద్ధనిపుణుల వాదము.

ఏ రెండుమూడు రోజులలోనో, పోర్చుగలు దేశములో విప్లవము జరుగగలదేమో! లిస్బను నగరము నాజీల పరమగుటకుగా ప్రచండ ప్రయత్నాలు జరుపబడుచున్నవి. పిరణీసుపర్వతములు దాటి విచీప్రాన్సుద్వారా జర్మను సైన్యములు, యంత్రములువగైరా దాటివచ్చినట్లు వార్తలు సూచించుచున్నవి. లిస్బనునగరము నాజీల పరమైనచో బ్రిటీషువారికు ఇబ్బందికాగలదు. కావున ఈప్రయత్నమును బ్రిటన్ అరికట్టగలదు.

కలరా

26 తేదితో అంతమైన గతవారంలో కందుకూరుతాలూకాలో 3 గ్రుకికి తగిలి వకరు చనిపోయిరి. దర్శిడివిజనులో 4 గురికితగిలి యిద్దరు చనిపోయిరి, అని హెల్తుఆఫీసరుగారి ప్రకటన.

శ్రీహరికోట డాక్టరు

"ఒకమనిషి చేతిలో గడ్డతేచి ఆస్పత్రికిరాగా సెయ్యి రు 2 ల వంతున అమ్మకుండని ఎత్తి పొడిచి జనరల్ ఆస్పత్రికి పొమ్మని తరిమాడు.

కండ్లకలకరోగి చీటి పోగొట్టుకున్నాడని అట్టి మందుకేయకనే తరిమివేశాడు"

అని వీకేవో నిదర్శనాలతో వ్రాస్తున్నాడు ఒక విలేకరి, శ్రీహరికోట అంటే ఆదొక అండమానుకంటే నికృష్టమైనదీవి. అలాంటిచోటికి ఎవరినైనా పారమార్థిక చింతగలవారిని వెయ్యడం ఉచితం

అన్న దేవులరెడ్డి

కాంగ్రెసుపార్టీలోఉండి పార్టీ నియమాలకు విరుద్ధంగా నడిచాడని అన్న దేవుల రామిరెడ్డి కౌన్సిలర్ మీద డిసిప్లినరిఆక్షన్ తీసుకుంటామని రాష్ట్రకాంగ్రెసువారు నోటీసుయిచ్చారు.

"మానుషముగల దొరబిడ్డగాక
సుకవి నోటికిట్లకు వెరచునా"

అన్నట్లు రెడ్డిగారికి చీమకుట్టినట్లు—

తుంబూరు వెంకయ్య

తుంబూరు మునసబు వెంకయ్యగారు, శాసనసభ్యుడు అరెస్టుగాని సత్యాగ్రహి బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారి దళము తుంబూరు వచ్చినప్పుడు పలకలేదు, భాషించలేదు, మంచినీళ్లుగూడా యివ్వలేదు సరిగదా! వారు వెళ్లుతుంటే "మాపీడ పొయ్యింది పొమ్మన్నా"డట. మా నవుల్లో గూడా ఏలాంటివారుంటారో చూడండి!

అమెరికా సహాయము

ఈపరిస్థితుల్లో అమెరికా మాటలతోనే పొద్దుపుచ్చక వెంటనే పరికరలను తనరక్షణలో అందించడమే గాక, ప్రత్యక్షయుద్ధంలో దిగితేనే గాని లాభంలేదు. బ్రిటన్ బలాబలములు స్వస్థితిలో వుండగనే అమెరికాగూడా యుద్ధానికి దిగినచో జర్మనీ ఓడిపోకతప్పదు. అట్లుగానిచో అమెరికాకే చిక్కులు తటస్థించగలవు.

12 తేది వర్కరులసభ

జిల్లాకాంగ్రెసు వర్కరులసభ జరగుతుంది, అరెస్టుగాని సత్యాగ్రహులనుగూడ ముఖ్యంగా రమ్మంటున్నారు.

శానిటరి ఇన్స్పెక్టర్ల మార్పు

చాదేశ్వరరావు, సాంబశివరావు గార్లను మరోజిల్లాలకు మార్చారు.

ఈపద్ధతి చాలామంచిది. ఎక్కువకాలం ఒకచోటే వుండడంవల్ల శానిటేషన్ నాశనం ఔతుంది. హోటళ్లవల్లనే సాంక్రామికవ్యాధులు ప్రబలుతున్నవి. హోటళ్లలో వీళ్లు నిమంత్రణ బ్రాహ్మణులమాదిరి ఉచితంగా మెక్కటమే కదా ఆవి ఎంత చండాలంగావున్నా వాటిజోలికిపోరు. కొత్తవారు ఈ ఉచితవ్యాధికి పాల్పడకుండురుగాక. ఎక్కువ కంప్లైంట్లున్నటువంటి కృష్ణరావుగారి ఆసు ఇంకా ఆడుగునబడ్డదేమి?

రాజీనామా యిస్తావా

ఒక జిల్లాబోర్డుమెంబరు తామకోరిన ప్రకారం యిద్దరు టీచర్లను ట్రాన్సుఫరు చేయనందున వైస్ ప్రెసిడెంటు, ప్రెసిడెంటు గారలమీద అలిగి రాజీనామా ఇస్తానని ఇంద్రగంటితో అన్నాడట.

ఏలాంటి దౌర్భాగ్యులున్నారురా నాయనా బోర్డులో? అయితే టీచర్లవద్ద ఖర్చులు తీసుకొని ట్రాన్సుఫర్లకోసం జిల్లాబోర్డు చుట్టుతిరిగే మెంబర్లకంటే వీరుమాత్రం చాలామేలు.

సాదా

రాచకీయ గంధంలేని నూనె శేషాచలంశెట్టి యిల్లు "విప్లవయుగం" కోసం గత తే 20 ది సర్చి చేశారట. ఏమీ దొరకలేదు.

జన్నవాడ ట్రస్టీలకు

రథంతాలూకా ఇనుప సామానులు కొడవలూరు కమ్మరికపనిచేసే సాహెబ్ వద్ద అట్లనే వున్నవనీ, నేడు బోలెడుధర పలుకుతుందని ఒక మిత్రుడు చెప్పాడు. తక్షణం తెప్పించండి. గుమాస్తా ఎరుగునట అడగండి.

గూడూరుబోర్డు గలాటా

"తే 6 ది మీటింగులో విజటర్సు ఎవ్వరు ఉండగూడదని ప్రెసిడెంటు ఉత్తర్వు ఇచ్చాడు. సామ్యూల్ పంచాయితీ ఆఫీసరు యిచ్చిన రెస్టొరేషన్ ఉత్తర్వుమాపినా, కోర్టులో దావావేసిన కారణంచేతగూడ సె. 57 (3) ప్రకారము నాకు అధికారం ఉన్నది నీవువెళ్లను అనిచెప్పినా వినక, మెడబట్టి నెట్టించెదను, పోలీసుచేత అరెస్టుచేయించెదనని అవమానపరచిరి. ఇతర మెంబర్లు మాట్లాడినా జవాబివ్వలేదు. ఇస్మాయిల్ రామయ్యతో, 7 గురు మెంబర్లు వాకవుట్ చేసిరి ప్రొటెస్టుగా.

—ఒకవిలేకరి.

ప్రెసిడెంటు గారూ! మీరు చెప్పేప్రకారము సామ్యూల్ గారు మరొక మెంబరుకు నొక్కైతే చట్టప్రకారము కోర్టుద్వారా చర్య జరపవచ్చుగదా ఎందుకీ అనవసర పార్టీలు పెంచుకుంటారు?

జిల్లాబోర్డు మీటింగు

నెల్లూరుజిల్లాబోర్డు మీటింగు 16-5-41 తేదీ సాయంత్రం జరుగును - ప్రత్యేక మీటింగు సా॥ 3-30 గంటలకున్నూ, సాధారణ మీటింగు సా॥ 4 గం॥లకు జరుగును.

—విమర్శకుడు.

మునిపుంగవుని మహామహిమ.

రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

'గోల్డన్ పిల్సు' ఆత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవించ మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి, వీర్యవృద్ధి. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటి బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవనపటుత్వమునిచ్చును. దీని అద్భుతప్రభావమును స్విట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడి చూచిరి. వాడిన ఆకులుగూడ మళ్లీ మామూలురంగువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నాటికి నూరురెట్లధికమగును. వెంటనే 'గోల్డన్ పిల్సు' సేవించ మొదలిడుడు. మందు సేవించుటకుముందు మీతూనిక చూచి తర్వాత వారముతాలి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజూవుచేయు యెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషులు ప్రేమ లభ్యంగించుటకు యింతకంటె వేరెవ్వీలేవు.

30 దినాలు సీసా 5—0—0
15 దినాలు ,, 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

నమ్మకమగు బంగారు, వెండి నగల వర్తకులు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనే చేసియివ్వబడును.

డాక్టరు. కె. వి. నాయుడుగారి

పవనామృతం (Regd.)


కన్ను, మూతి వంకరపోవుట, మాటతొ లిబుకగా నుండుట, కాలు, చెయ్యి పడిపోవుట, నడుము క్రిందిభాగము చచ్చుబడుట మున్నగువాత వ్యాధులను గ్యారంటీగా నివారణ చేయును.

వారం మందు వెల రు 5-0-0.

డాక్టర్. కె. వెంకయ్య నాయుడు,

శిఖరం వారివీధి, నెల్లూరు.

డాక్టర్ సి. ఎ. కె. చార్య



పళ్ళు స్పెషలిష్టు

బృందావనం,


నెల్లూరు.

ఆంధ్ర దేశమునందు మొదటి పరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు 1-0-0

బవున్లో ఇంటికివచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.



అత్యుత్తమమైన రంగూన్ వజ్రములకు

నవనాగరిక ఆభరణములకు, రజిత గృహోపకరణములకు నమ్మకమైన స్థలము

"శేట్. బాబులాల్ జవార్ మల్ అండు కో"

మీ విశ్వాసములకు పాత్రులైన నగల వర్తకులు.

"జయలక్ష్మి విలాస్"

చిన్న బజారు, (BJN) నెల్లూరు.

ఎనామిల్ కలరు వేయబడిన బంగారు గాజులు, బంగారములు వెండి పట్టెగొలుసు రకములు తయారు చేయించువారు

[illegible] వెండి పట్టెగొలుసు [illegible] మొత్త విక్రయ దారులు

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి మేహపుట్టలు, సెగ, సవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం

[illegible] రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు) ప్రొప్రయిటరు [illegible] రెడ్డి, గోపాలపురం [illegible]

డాక్టరు గిరిగారి

అమృత సాలా మిశ్రీ

దేశీయ ఔషధములలో వస్తుంసకత్వమును నిర్మూలించుశక్తిని యిదియొక్కటియే. శరీరమును ధారుఢ్యపరచి చక్కని కండర పుష్టిని కలుగజేసి మనోశక్తిని పెంపొందింపచేయుటచే, సర్వవిధములైన వాతరోగములను పోగొట్టి, నరములను పటుత్వమును ఇచ్చుటయేగాక రసాయనముగ పనిచేయును. దీనిని ఇంద్రియస్ఖలనము మొదలుగాగల దుర్బలములను కలిగించెడి వ్యాధులను గలవారందరు సుపయోగించవచ్చును. యిది యింద్రియమును గట్టిపరచుటలో ప్రఖ్యాతిం హించియున్నది. యిది రక్తమును శుద్ధిపరచుశక్తి గుణమును పొందియుండుటచే, కుష్టు, క్షయ, శూలలు, అన్నివిధములైన మేహములు కొరుకు, సవాయి, వాని వలన గలుగు దుండెడు ఉపద్రవములను పోగొట్టును. వివరములు మందుతో పంపబడును.

వెల పౌను 1-కి రు. 3-0-0.

—డాక్టరు గిరిగారు

18 బాల్ ఫోర్ రోడ్డు, కీల్పాక్, మద్రాసు.

నకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము



అమృతాంజనము



తామర మందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండే పూతలతో నిర్మూలము చేయును

ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మిర్లు మొదలగు కోట్లకొలది జనులకు ఆపత్కాలములలో ప్రాణదానమొసగి ప్రపంచమంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

యితరులు యిదే పేర్లు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్ మార్కు గమనించి వాడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,

183 కాకర్లవారివీధి, నెల్లూరు.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియును, బలమును,

ఆరోగ్యము నిచ్చును.

కుటుంబ తీర్మానము



"......నా సలహా వినండి - లేనిపోని చిక్కులకు లోనుగాకండి, మీకుకావలసిన నగలు 'రాధాగోపాల్ కంపెని' వారివద్దనే కొనండి. వారికి నమ్మకమైనవారని ప్రఖ్యాతి కలదు. కోరినరకములన్నియుకూడ దొరకును.

రాధాగోపాల్ కంపెని,

బంగారు, వెండినగల వ్యాపారులు,

305 & 306 చిన్నబజారు, నెల్లూరు.



సరియైన జోశ్యము.



పండిట్ యి. యస్. కె. స్వామి, ఆస్ట్రాలజర్	ప్రొ॥ యల్. జి. శుక్ల బి. ఏ. (ఆనర్సు) గణకుడు.

5 ప్రశ్నలకు 1 రు., సం॥ ఫలితాలకు 2 రు., [illegible]కు 5 రు., జన్మజాతకం 10 రు., జన్మదినము, స్థలం, తేది, కాలం లేదా వ్రాయుకాలం వ్రాయండి

బృహత్ జ్యోతిషనిలయం,

71 అగ్రహారం, పరసువాకం, మద్రాసు.

నమ్మకమైన నగలదుకాణం

నమ్మకము—

త్వరగా యిచ్చుట—

కొత్త రకాలు—

పేటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఏది?

వెండి బంగారము

——> గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు - నెల్లూరు.



ఒకసారి "వెల్ కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

పల్లెటూళ్ల సమస్యలు

—*—

(౨-వ పేజీ కొరవ)

ఉదయగిరి బోర్డుస్కూళ్లు

ఉదయగిరి తా॥ బోర్డుస్కూళ్ల యూనియన్ స్థాయి సంఘం గత నెల 18 తేది సమావేశమై ఈ క్రింది ముఖ్యతీర్మానములు చేసెను.

అధ్యక్షుడుగా సుబ్బరాయుడుగారిని ఎన్నుకొనిరి.

ఖాయం టీచర్లకు పూర్తి జీతం ఇప్పించవలెను, స్కూళ్ల ననుసరించి యిక్విప్మెంట్లు ఇప్పించవలెను, జీతాలకోత తీసివేయవలెను, రూల్సు ననుసరించి ప్రయాణభృతి నిప్పించవలెను, ఇక్విప్మెంట్లు, భాయములు, సీనియారిటీ ననుసరించి చేయవలెనని జిల్లాబోర్డును కోరుటను - బోర్డు ఉపాధ్యాయులవలె పంచాయతీల ఉపాధ్యాయులకు స్కూళ్ల నిప్పించవలెను. వేసవిలో ఒంటిపూట స్కూళ్ళను పెట్టవలెను. శనివారం అర్ధరోజు కలవుగ నిర్ణయించ వలసిందని లో. బో. యిన్స్పెక్టరును కోరుచును - చందా 0-4-0 లు చెల్లించవలని సభ్యులను కోరుచు తీర్మానములు గావించిరి. —జె. సుబ్బరాయుడు.

తీర్మానాలన్నీ చదివితే "నాకు ఆయుష్యం, నాకు ఆరోగ్యం, నాకు ధనం, నీకు ఋణం" అన్నట్లున్నదేగాని దేశవిషయంగా ఒకముక్కలేదు. "వార్తావిధానం ప్రవేశపెట్టాలె, ఉపాధ్యాయులు ట్రెయినింగుతోపాటు ఆయుర్వేద ట్రెయినింగు నిచ్చి ఊరూర కొన్ని ముఖ్యమందులిచ్చి దినానికి 1 గంట వైద్యం చేయించాలె, ఉపాధ్యాయులంతా రాత్రిపూట పెద్దవారికి ఉచితంగా వయోజన విద్యా[illegible] చెయ్యాలె, పత్రికలు తెప్పించి ప్రతి[illegible] గ్రామంలో అందర్ని చేర్చి దేశవిషయాలు యుద్ధవిషయంగా య దా ర్థ వా ర్తలు [illegible] తెలుపచాలె" మున్నగు ఎన్ని విషయాలు లేవు చేస్తే. ఉపాధ్యాయులు దేశసేవకులుగా మారాలి. అప్పుడు ఉపాధ్యాయవృత్తి పల్లెటూళ్లకు ఉపకరిస్తది.

★

ముప్పవరం.

కోదండరామస్వామి కల్యాణోత్సవం మహా వైభవంగా జరిగింది.

—వెంకటేశ్వర్లు.

ఏటా జరిగే యీ ఖర్చులు మన్నితం జేసి ఒక ఆయుర్వేదఆసుపత్రి స్వామివారి పేరుతో పెడితే ఎంతబాగుంటుంది?

*

గూడూరు డివిజన్ రెడ్క్రాస్‌ఫండు

నాయుడుపేట డివిజన్లో యిండ్లు కాలిన గ్రామస్థులు రెడ్క్రాస్ నుండి సాయంచేయమని అర్జీయిచ్చుకున్నారట.

—నాయుడుపేటవాలా.

ఇది వారికి చేరివుంటే కలెక్టరుగారు తప్పక సాయపడతారనే మా నమ్మకం.

*

సైదాపురం పోలేరమ్మ.

యుద్ధటిక్కట్ల పాదావిడిమండి నిన్న నేడు కోలుకున్న జనానికి పోలేరమ్మజాతర పండగ లొకటి కుతిద్యు తగులుకున్నవి.

—సిద్ధారెడ్డి.

హిట్లరురాక్షసుడి జాతరతో వేగే యీదినాల్లో పోలేరమ్మజాతర మానకుంటే ఏం? బాంబుగుండ్లు, టాంకులు లేవే ఆ ముండదగ్గర భయపెట్టడానికి?

ఓ చదువుకొన్న ప్రెసిడెంటుగారూ! ఈ పిచ్చి జాతర్లతో యింకా ప్రొద్దు బుచ్చుతుంటారా స్వాతంత్ర్య కృషికులకు దోహదమివ్వక.

★

పెదపవని బ్రంహోత్సవం.

కందుకూరు తా॥ పెదపవనిలో గతనెల 13 తేది బ్రంహోత్సవం శుభాంతంగా జరిగింది. గుడ్లూరు సబ్ యిన్స్పెక్టరు మామూలుగాపొద్యే ఒకవీధిన రథంపోకుండా అటకాయించాడు, పెదరించాడు, శివాల్యారు చూపాడు. కాని ఇక్కడ పాకిస్తాన్, జిన్నాస్థాన్, ముస్లింలీగు పార్టీ యేమీ లేదు. హిందూ మహమ్మదీయులేకమై ఆ వీధిగుండా పోయితీర్వాల్సిందే నన్నారు. చివరకు పోలీసుకేవలి శాంతించింది. ప్రజలపంతం నెగ్గింది.

ఆరాత్రి రాచకీయసభలో నాగమూర్త్య వీర్య రాఘవయ్య, యల్లమందారెడ్డి, రామిరెడ్డిగార్లుపన్యసించిరి.

14 తేది కూడం వర్సారెడ్డికి ఉత్సవంచేసిరి. బొమ్మారెడ్డి - చిన్నయ్య - నాగమూర్త్య - రామయ్యగార్లుపన్యసించిరి.

ఇక్కడ పోలీసుచెయ్యి క్రిందై ప్రజలపంతం నెగ్గడానికి కారణం తెలుసా! హిందూమహమ్మదీయులేకమై రథంలాగడమే! గావున సోదరులారా! "హిందువులును మహమ్మదీయులును ఏకముకన్నండి! అందరు ఒకటై అమెరీనడిగితే అపుడే తెగునండి!"

★

రాపూరు తా॥ రేగడపల్లె

రేగడపల్లెలో ఏప్రెలు 18 రాత్రి అర్ధ్యయదు లేకుండా మాచి పక్కిరాహ్మణ యింట్లో మున్నూరుకుప్పైన వాలి పోయింది. దొంగలను బ్యాటరీలైటుతో గుర్తించి పేరెత్తినూడా అరిచిందట ఆస్త్రీ. దొంగ ఆమెచేతిమీద బాకుతో పొడిచి వెళ్లిపోయాడట. తే 19 న పోర్టు, పోలీసులువచ్చి యదర్ల పుల్లారెడ్డి, చాకలపోలు గాడు, గుండేలు మల్లుగాడు అనేవార్ని అరెస్టుచేసి ఆరాత్రి గుండ్లోలులో వుంచుకొని 20 తేది రాపూరుస్టేషనుకు తీసుకెళ్లి తే 31 న వదలిపెట్టారట. "తిరుమలేశా! దీనిభావమేమి?"

—రైతు.

మేమడిగేది ఒకటే:- ఇన్వెస్టిగేషనుకు వెళ్లిన పోలీసువారు నేరం జరిగిన చోట విచారించినమీదట గదా ముద్దయిలను అరెస్టుచేసి ఉంటారు. 19 తేది అరెస్టుచేసి రాపూరుకు తీసుకవచ్చి 21 తేది వదిలిపెట్టవలసిన అవసరమేమి వచ్చింది?

———

రాపూరు తాలూకా

చీకవోలు పిల్లలచెర్వు రిపేరును ఆయుకట్టుదార్ల కివ్వకుండా ఎవ్వడు కంట్రాక్టుచేసి ఎరుగని పరాయి గ్రామస్థుడికి ఎస్టిమేట్ లేటుకుపని ఇవ్వాల్సిన అవసరమేమా అని తాశిల్దారు చర్యను నిరశిస్తున్నారు.

★

ఎవనపల్లి వెంకటశెట్టిని దూరబాం కొట్టలో యుంది నిజమా?

★

కొత్తకోట్లవల్లెలో రామిరెడ్డి ఇనుపదీసుకవైటికి లాగమన్నారటనే ఏ సందర్భంలోనండీ?

★

దిగ్గోలు, రేగటిపల్లెలో 14 ఇండ్లు దహనమై లీదలు బాధపడుచున్నారు. వెంకటగిరి ప్రభువుకు దయగల్గలేదు. డబ్బు దుగ్గాణి ఇవ్వకున్నా మహాప్రభువు కొండకు చీటీయిస్తే చాలు!

——— —ఒకవిలేకరి

వాసిలి వార్షికోత్సవము

బోర్డుపాఠశాల వార్షికోత్సవం తే 4 ని ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జయప్రదంగా జరిగింది. వెంకట్రామయ్యగారు స్కూళ్ల శిక్షాక్రమమును మిగిలినవానిని ఇతరవిషయములను గూర్చి ఉపన్యసించిరి. విద్యార్థులచే కవి సమ్మేళనం, కోలాటము ప్రదర్శనము, గరికపాటివ్యాఖ్యానము, ప్రతాపరాత్రిలో కొంతభాగము ప్రదర్శింపబడెను. విద్యార్థులకు బహుమతులు లొసంగబడెను.

—పుల్లయ్యనాయుడు.

50 సం॥లుగా ప్రఖ్యాతి చెందిన

మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత మలబద్ధకము, స్వప్న స్ఖలనము, వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇది రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు 1

మదనమంజరి ఫార్మసీ, చైనాబజారు మదరాసు

నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.

కావలి : ఓరియంటల్ స్టోర్సు.



కేసరిగారి

సుప్రసిద్ధ ఔషధములు

- గర్భ రక్షక -

గర్భస్రావము, అకాలప్రసవము, రక్తహీనము, శరీరమందు నీరుచేరుట, మలబద్ధకము మొదలగు జబ్బులకు దివ్యౌషధము. మందగులగు బిడ్డలు సుఖప్రసవము కోరు స్త్రీలు దీనిని సేవించుట అవసరము.

3 ఔ॥ రు 2.

- ప్రమేహాంతకం -

స్త్రీలకు సర్వపాహారణమును తెలుపుమ[illegible] నివర్తించుటలో దీనికి[illegible]

50 మాత్రలు రు 2.

- శ్రీఫలాదిపాన[illegible]

గ్రహిణీ, అతిసారము, క[illegible] కూడిన జిగటవిరేచనములు [illegible] ముగ కుదుర్చును. 3 ఔ[illegible]

- వసంతమాల[illegible] తైలం

కండ్లు చల్లగనుండుటకు, మం[illegible] పట్టుటకు, యీ తైలమును [illegible] మంచిది. బుద్ధిని హెచ్చించి చదు[illegible] ఆసక్తి కల్గించును. 6 ఔ[illegible]

కేసరి కుటీరం

రాయపేట - మద్రాసు

తెలుగుజిల్లాలకు ఏజంట్ల[illegible]

సీతారాం జనరల్ స్టోర్సు - మెయి[illegible] బెజవాడ

సికింద్రాబాదు బ్రాంచి - 4083 స్టే[illegible]



చూడామణిలో ఆచంట హేమలతాదేవి గారి నాట్యభంగిమము

ఆర్యవైశ్య మహాసభలు

నెల్లూరు ఆర్యవైశ్యయువకసంఘంలో అత్యుత్సాహం బైలుదేరింది. ఆహా! అదెక్కడి కోలాహలం? ఎక్కడి ఉత్సాహం? ఎక్కడి కార్యదీక్ష? ఏ యువకున్ని చూచినా ఆవేశంతో నిమగ్నులై యున్నారు. ఇటీవల ...

మే నెల 17, 18, 19 తేదీల్లో నెల్లూరు దవాఖానా వీధి ... వారితోటయందు 20 వ ఆర్యవైశ్యమహాసభ, 13 వ వైశ్యమహిళాసభ, 9 వ యువజనమహాసభ, 5 వ వ్యాయామసభ, 4 వ కవిపండితపరిషత్ మహాసభ, జరుగనున్నవి. 17 వ తేదీ ఉదయం మహాసభాధ్యక్షులకు గొప్ప ఊరేగింపు జరుగును. బందర్ వైశ్యబ్యాండ్ ఉత్సవము ముందునడుచును. ఈ మూడుదినాల్లో వ్యాయామ ప్రదర్శనములు, నాటకప్రదర్శనలు, హరికథలు, ఎన్నెన్నో ప్రదర్శింపబడనున్నవి.

హిందూ-ముస్లిం అల్లరులు

బీహారు

ఇచ్చట వారంరోజులనుండి తీవ్రంగా కొట్లాటలు జరిగిన ఫలితంగా 39 మంది చనిపోవడం, 97 మంది గాయపడడం సంభవించింది. 600 మందిని ఇప్పటికి అరెస్టుచేశారు.

ఢక్కా

6 తేదీ రాత్రి ఢక్కాలో ఒక దేవాలయమువద్ద ఒకడు కత్తితో పొడువబడ్డాడు. పోలీసు కావలావల్ల ... అచ్చట ఎక్కువ అల్లరులు లేవు.

కాన్పూరు

ఇచ్చట అల్లర్లు చాలవరకూ తగ్గిపోయి శాంతి నెలకొల్పబడింది. 144 సెక్షన్ క్రింద ఇవ్వబడిన ఉత్తర్వు రద్దుచేయబడింది.

★

బొంబాయిలో అల్లర్లు శాంతించినవి.

వేలూరు డిటెన్యూలు

మద్రాసు ప్రభుత్వమువారు ఇటీవల వీరి విషయమై ఒకప్రకటన గావించిరి. దానిలో డిటెన్యూల ఆహార పదార్థాలవిషయమై ప్రభుత్వం శ్రద్ధవహించుచున్నట్లు, అవసరమైనచో వారికి కుటుంబ ... ఇవ్వబడుచున్నట్లు, ... తొలగింపబడుచున్నట్లు, ... చేయబడినది.

రూజువెల్టు అస్వస్థత

అమెరికా అధ్యక్షుడు రూజువెల్టుగారు కొద్ది రోజులుగా అస్వస్థత అనుభవించుచున్నట్లు తెలియుచున్నది.

కావలితాలూకా కొమ్మి గ్రామంలో శ్రీ మద్దల ఆదినారాయణస్వామిగారు ఏప్రిల్ 25 వ తేదీన సత్యాగ్రహంచేసి అరెస్టుగావింపబడి ఢిల్లీ యాత్ర బట్టిరి.

ఆంధ్ర గ్రామపాలన పోషకసమాజం, నెల్లూరుజిల్లా.

ఆంధ్ర గ్రామపాలన పత్రిక ... ఈజిల్లాలో ... చందాదారులు ... గ్రామోద్యోగులు ... కార్యములో ... వారికి ...

యస్. రాజారావు,
సెక్రటరీ, గ్రామోద్యోగులసంఘం, కందుకూరు.

★

కందుకూరు తాలూకా గ్రామోద్యోగుల సభ.

28 తేదీ ... రావుగారి అధ్యక్షతన సమావేశమై సవరణలను నిరసించిరి. ... తీర్మానాలు చేసిరి. అవి జిల్లా కలెక్టరుకు, ప్రభుత్వానికి పంపబడినవి.

ఈక్రింది 5 కేంద్రాలలోనూ తీర్థయాత్రలు ప్రారంభమైనవి

ప్రజలు తండోపతండములుగా తరలివచ్చి, చూచి, ఆనందించి, తరించిపోతున్నారు

న్యూటాకీ పిక్చర్‌పాలెస్ – నెల్లూరు, వెంకటేశ్వరటాకీస్ – తెనాలి,
లక్ష్మీ టాకీస్ – బెజవాడ, గజలక్ష్మీటాకీసు – రాజమండ్రి, మినర్వాటాకీసు - బందరు.

మీపూరు వస్తుంది త్వరలోనే.
విడుదల తేదీకై నిరీక్షించండీ దిగువ కేంద్రాలలో
విజయనగరం, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, ఏలూరు.

వెర్రి వెకిలిపిశాచాల్ని వేటాడినచిత్రం!
అనర్థకలతల్ని హతమార్చిన చిత్రం!
ఆంధ్రమహాశయుల్ని ఆకర్షించినచిత్రం!
విజయపతాకంతో విహరిస్తూవున్న చిత్రం!
ప్రభువు ప్రసాదించిన ప్రశస్తచిత్రం.

శోభనాచల పిక్చర్సువారి—

దక్షయజ్ఞము



సరఫరాలకు : శోభనాచల పిక్చర్సు, లిమిటెడ్, మిర్జాపూర్‌పాలెస్, మైలాపూరు, మద్రాసు. | మైసూరురాష్ట్రానికి : హేమలతాపిక్చర్సు, బెంగుళూరు. | దత్తమండలములకు : అనంతపిక్చర్ సర్క్యూట్, కర్నూలు.

విడుదల – త్వరలో

శ్రీ రాజేశ్వరీవారి వినూత్న కళాసృష్టి

తల్లి ప్రేమ

... Publisher and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power-Press, 168 Dandayuri St. Nellore,